నమస్తే తెలంగాణ
Telangana Today
నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, సోమవారం 02 సెప్టెంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# ప్రపంచానికి నీటి కష్టాలు.. ఐఎస్ఎస్‌కు తొలి భారతీయుడు




### ప్రపంచ జలభద్రత నివేదిక (గ్లోబల్ వాటర్ సెక్యూరిటీ రిపోర్ట్)

- ఇటీవల ప్రపంచ జలభద్రత నివేదికను ఐక్యరాజ్య సమితి
- విశ్వవిద్యాలయం (యూఎన్‌యూ) విడుదల చేసింది.
- ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలో 2030 నాటికి భారత్, చైనా సహా 113 దేశాల్లోని 560 కోట్ల మంది (72%)ని నీటి కష్టాలు చుట్టుముట్టనున్నాయి.
- పాకిస్థాన్, ఇథియోపియా, హైతీ తదితర 24 దేశాల్లోని 6.42 కోట్ల మంది (8%) ప్రజలకు తాగడానికి పరిశుభ్రమైన తాగునీరు దొరకడం కష్టమేనని, జలసంక్షోభంతో తీవ్రమైన ఆహార కొరత ఏర్పడటం వల్ల ఆకలి చావులు పెరిగే అవకాశముందని కూడా నివేదిక పేర్కొంది.
- ప్రపంచ జనాభాలో సుమారు వంద కోట్ల (20 శాతం) మందికి మాత్రమే తగినన్ని పరిశుభ్రమైన నీళ్లు అందుబాటులో ఉంటాయని నివేదిక స్పష్టం చేసింది.
- ప్రజల అభ్యున్నతి కోసం ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17 సుస్థిరాభివృద్ధి సూచికల్లో ప్రధానమైనది 'అందరికీ సరిపడా పరిశుభ్రమైన నీటిని అందుబాటులో ఉంచడం(ఒక మనిషికి రోజుకు కనీసం 50 లీటర్ల పరిశుభ్రమైన నీరు)'.
- ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన ఈ లక్ష్యంపై ఐఎన్‌యూ 186 దేశాల్లో నివసిస్తున్న 778 కోట్ల ప్రజలకు 2030 నాటికి పరిశుభ్రమైన నీరు ఏ మేరకు అందుబాటులో ఉంటుందనే అంశంపై అధ్యయనం చేసింది. అందులో వెల్లడైన అంశాలతో ప్రపంచ జలభద్రత నివేదిక (గ్లోబల్ వాటర్ సెక్యూరిటీ రిపోర్ట్)ను ఇటీవల విడుదల చేసింది.

**నివేదికలోని ప్రధానాంశాలు**

- ప్రపంచవ్యాప్తంగా కాలుష్య తీవ్రత నానాటికీ తీవ్రమవుతోంది. ఇది భూతాపాన్ని పెంచుతుంది. దాంతో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. ఇది ఎల్‌నినో, లానినో పరిస్థితులకు దారితీస్తుంది. వర్షం కురిస్తే కుంభవృష్టిగా కురవడం లేదంటే రోజుల తరబడి వర్షాలు కురవకపోవడం (డ్రై స్పెల్) వంటి అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు నీటి కొరతకు ప్రధాన కారణం.
- వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలుగా మార్చడంపై దృష్టి పెట్టకపోవడం భూగర్భజలాలను ఇష్టారాజ్యంగా తోడేయడం కూడా నీటి కొరతకు దారితీస్తుంది.
- పంటల సాగులో యాజమాన్య పద్ధతులను పాటించకుండా ఇష్టారాజ్యంగా నీటిని వినియోగిస్తుండటమూ నీటి ఎద్దడికి దారితీస్తుంది.
- రుతుపవనాలపై అత్యధికంగా ఆధారపడేది, ఎల్‌నినో, లానినో ప్రభావం అత్యధికంగా పడేది కూడా ఆసియా–పసిఫిక్ దేశాలే. ఇందులో అత్యధిక జనాభా ఉన్న చైనా, భారత్ ఉన్నాయి.
- ఆసియా–పసిఫిక్ ప్రాంతంలోని 113 దేశాల్లోని 560 కోట్ల మంది ప్రజలకు నీటి కష్టాలు చుట్టుముట్టనున్నాయి.
- పాకిస్థాన్, ఇథియోపియా, హైతీ, చాద్, లైజీరియా, మడగాస్కర్ తదితర 24 దేశాల్లోని 6.42 కోట్ల మందికి తాగడానికి పరిశుభ్రమైన గుక్కెడు నీళ్లు కూడా అందుబాటులో ఉండవు.
- ఫిన్లాండ్, అమెరికా, న్యూజిలాండ్ నార్వే, యునైటెడ్ కింగ్‌డమ్, స్వీడన్, స్విట్జర్లాండ్, లక్సెంబర్గ్, లాత్వియా తదితర దేశాల్లోని వంద కోట్ల మంది 49 దేశాల్లోని వంద కోట్ల మంది ప్రజలకు మాత్రమే తగినన్ని పరిశుభ్రమైన నీళ్లు అందుబాటులో ఉంటాయి.
- ప్రపంచ జలభద్రత నివేదిక ప్రకారం 2030 నాటికి, నీటి కష్టాలు చుట్టుముట్టనున్న దేశాలు 113
- 113 దేశాల్లో నీటి కష్టాలు ఎదుర్కోనున్న జనాభా 560 కోట్లు
- పరిశుభ్రమైన తాగునీరు కూడా లభించని దేశాలు 24 (ఈ 24 దేశాల్లో 6.42 కోట్ల జనాభా ఉంది.)
- ఒక మనిషికి రోజుకు కనీసం కావాల్సిన పరిశుభ్రమైన నీరు 50 లీటర్లు
- పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉన్న దేశాలు 49
- పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉన్న జనాభా 100 కోట్లు



### షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్

- భారతదేశం–పాకిస్థాన్ కలిసి పనిచేసే ఏకైక బహుపాక్షిక సంస్థ.
- ఇది శాశ్వత ప్రభుత్వ అంతర్జాతీయ సంస్థ.
- 2001లో ఎస్‌సీవో ఏర్పాటు కాగా.. 2003లో అమల్లోకి వచ్చింది.
- ఈ సంస్థ లక్ష్యం సభ్య దేశాల మధ్య పరస్పర విశ్వాసం, సద్భావనను బలోపేతం చేయడం. రాజకీయాలు, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, పరిశోధన, సాంకేతికత, సంస్కృతి రంగంలో సమర్థవంతమైన సహకారాన్ని ప్రోత్సహించడం. విద్య, ఇంధనం, రవాణా, పర్యాటకం, పర్యావరణ పరిరక్షణ మొదలైన రంగాల్లో సంబంధాలను మెరుగుపరచడం. సంబంధిత ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని నిర్ధారించడం.

**ఎస్‌సీవో సభ్య దేశాలు**

- చైనా, రష్యా, భారతదేశం, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్, కజకిస్థాన్
- చైనా తన బీఆర్ఐ (Belt and Road Initiative) ప్రోత్సాహం కోసం ఈ వేదికను ఉపయోగిచుకుంటున్నది. ఈ చైనా ప్రాజెక్టుకు భారత్ మద్దతు ఇవ్వడం లేదు. గతేడాది సైతం ఎస్‌సీవో సంయుక్త ప్రకటనలోనూ బీఆర్ఐ ప్రస్తావనకు భారత్ అనుమతించలేదు.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్



### చంద్రుడి మట్టితో మంచినీరు

- చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లోని నింగ్‌బో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటీరియల్స్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్‌కు చెందిన శాస్త్రవేత్తలు చంద్రుడి ఉపరితలం నుంచి సేకరించిన మట్టి నుంచి నీటిని వెలికితీశారు.
- చంద్రుడిని మానవులకు నివాసయోగ్యంగా మార్చే దిశగా చైనాకు చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని చేపట్టారు.
- చాంగ్ ఈ–5 మిషన్‌లో భాగంగా శాస్త్రవేత్తలు చంద్రుడి ఉపరితలం నుంచి తెచ్చిన మట్టిని 1,200 కెల్విన్‌కు పైగా వేడి చేసి, ప్రత్యేకమైన ప్రక్రియ ద్వారా నీటిని వెలికితీశారు.
- ఒక టన్ను మట్టితో దాదాపు 500 లీటర్ల తాగు నీటిని తయారుచేయవచ్చని పేర్కొన్నారు. చంద్రుడిపై మట్టి నుంచి తయారుచేసిన నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా కూడా వేరు చేయవచ్చని శాస్త్రవేత్తలు చెప్పారు.





### డాక్టర్ రఘురామ్‌కు ప్రతిష్టాత్మక ఐఎస్ఎస్ ఫెలోషిప్

- ప్రముఖ సర్జన్ డాక్టర్ పిల్లారిశెట్టి రఘురామ్ అంతర్జాతీయ శస్త్రచికిత్స సమాఖ్య (ఐఎస్ఎస్) ఫెలోషిప్‌ను మలేషియా రాజధాని కౌలాలంపూర్లో జరుగుతున్న 'వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ సర్జరీ' 50వ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో అందుకున్నారు.
- హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్ లో డాక్టర్ రఘురామ్ పనిచేస్తున్నారు.
- ఈ ఫెలోషిప్‌ను స్వీకరించిన ఏకైక భారతీయుడిగా, భారత ఉపఖండంలోనే పిన్న వయస్కుడిగా డాక్టర్ రఘురామ్ నిలిచారు.

### ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోదీ

**పర్యటనలో ముఖ్యాంశాలు**

- ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన లక్ష్యంగా రెండో విడత అంతర్జాతీయ శాంతి సదస్సుకు భారత్ ఆతిథ్యమివ్వాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రతిపాదించారు.
- అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ఈ సదస్సు నిర్వహణకు తగిన ప్రాంతమని అలాగే, భారత్‌తో పాటు సౌదీ అరేబియా, ఖతార్, తుర్కియే, స్విట్జర్లాండ్ దేశాలను కూడా సదస్సు నిర్వహణకు పరిగణనలోకి తీసుకుంటున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు చెప్పారు.
- స్విట్జర్లాండ్‌లో 2024, జూన్‌లో జరిగిన తొలి విడత ఉక్రెయిన్ శాంతి సదస్సుకు 60 దేశాల అధినేతలు హాజరయ్యారు. భారత్ నుంచి విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి మాత్రమే ఈ సదస్సులో పాల్గొన్నారు.
- వ్యవసాయం, ఆహార పరిశ్రమ, వైద్య ఉత్పత్తుల నియంత్రణ, కమ్యూనిటీ సహాయ ప్రాజెక్టులు, సాంస్కృతిక రంగాల్లో కలిసి పని చేయాలని రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి.
- 'వ్యవసాయం, టెక్నాలజీ, ఫార్మా, ఇతర రంగాల్లో సహాయ, సహకారాలను మరింత పెంచుకునే మార్గాలపై చర్చించారు. సాంస్కృతిక సంబంధాలను, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది.
- 1991లో ఉక్రెయిన్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. సోవియట్ యూనియన్ విడిపోయిన తర్వాత 1991లో ఉక్రెయిన్‌ను స్థాపించారు. అప్పటి నుంచి నేటి వరకు ఏ భారత ప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించలేదు.




- ప్రధాని మోదీ జెలెన్‌స్కీకి 'భీష్మ క్యూబ్'లను అందజేశారు.

**భీష్మ క్యూబ్ అంటే ఏమిటి?**

- గాయపడిన వారికి వెంటనే చికిత్స అందించేందుకు ఈ క్యూబ్‌లు సాయపడతాయి.
- ప్రతి భీష్మ క్యూబ్‌లో ప్రథమ చికిత్స అందించే పరికరాలు, గాయాల చికిత్సకు అవసరమైన వైద్య పరికరాలు ఉంటాయి.
- చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కావాల్సిన సర్జికల్ సాధనాలు కూడా వీటిలో ఉన్నాయి.
- కాలిన గాయాలు, ఎముకలు విరగడం, రక్తస్రావం వంటి 200 అత్యవసర కేసులకు వైద్య చికిత్సను అందించే సామర్థ్యం ఈ క్యూబ్‌లకు ఉంటుంది.

### విద్య, ఉద్యోగ సమాచారం

**ఐటీబీపీఎఫ్‌లో...**

ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్)లో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 819
- **పోస్టులు:** కానిస్టేబుల్ (కిచెన్ సర్వీసెస్)
- **అర్హతలు:** పదో తరగతితోపాటు ఎన్ఎస్‌క్యూఎఫ్ లెవల్–1 ఫుడ్ ప్రొడక్షన్ లేదా కిచెన్ కోర్సు పూర్తి చేసి ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 1
- **వెబ్‌సైట్:** https://recruitment.itbppolice.nic.in

**చెస్‌లో...**

సెంటర్ ఫర్ హై ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ (చెస్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** రీసెర్చ్ అసోసియేట్, జూనియర్ రీసెర్చ్ ఫెలో
- **విభాగాలు:** ఫిజిక్స్/అప్లయిడ్ ఆప్టిక్స్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 29
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

**నేషనల్ సీడ్స్‌లో...**

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** ట్రాన్స్‌లేటర్ (అఫిషియల్ లాంగ్వేజ్)
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 30
- **వెబ్‌సైట్:** www.indiaseeds.com

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ: జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో మొదటి రోడోడెండ్రాన్ గార్డెన్ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

ఆగస్టు 29 తరువాయి

10. ఉద్యోగులకు రాయితీ ధరలకు గృహ రుణం, కారు రుణం, విద్యా రుణం అందించడానికి ఏ బ్యాంక్ ఒప్పందంపై సంతకం చేసింది?
1) పంజాబ్, సింధ్ బ్యాంక్
2) ఎస్‌బీఐ
3) కెనరా బ్యాంక్
4) పంజాబ్ నేషనల్ బ్యాంక్

11. 2024, జులైలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ నుంచి ఏ సంస్థగా మార్చడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతి పొందింది?
1) కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ
2) ఎసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ
3) మైక్రోఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్
4) ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్

12. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) అమిత్ మిశ్రా 2) దాశరథి సింగ్
3) సునీతా గుప్త
4) రష్మీ బాజీపేయ్

13. 2024, జులైలో క్వాంట్ మ్యూచువల్ ఫండ్ సీఎఫ్‌వోగా ఎవరు నియమితులయ్యారు?
1) అమిత్ మిశ్రా
2) సిద్ధార్థ్ మొహంతి
3) శశి కటారియా
4) రష్మీ బాజీపేయ్

14. గీతానాస్ నౌసెదా ఏ దేశ అధ్యక్షుడిగా రెండోసారి ప్రమాణస్వీకారం చేశారు?
1) Lithuania 2) Luxenberg
3) Kyrgyzstan 4) Spain

15. ఇటీవల అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన జేమ్స్ ఏ దేశ క్రికెటర్ ?
1) న్యూజిలాండ్ 2) ఇంగ్లండ్
3) ఆస్ట్రేలియా 4) సౌత్ ఆఫ్రికా

16. సామాజిక, ఆర్థిక, పర్యావరణ పారామీటర్స్ పై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పురోగతిని అంచనా వేసే నీతి ఆయోగ్ ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ 2023–24లో ఏ రెండు రాష్ట్రాలు అగ్రగామిగా నిలిచాయి?
1) ఉత్తరాఖండ్, గోవా
2) పంజాబ్, ఒడిశా
3) ఉత్తరాఖండ్, కేరళ
4) ఒడిశా, కేరళ

17. 2024, జులైలో విజయాన్ని సాధించినందుకు వార్తల్లో కనిపించిన సబీరా హారిస్ కింది వాటిలో ఏ క్రీడతో సంబంధం కలిగి ఉంది?
1) కరాటే 2) షూటింగ్
3) రెజ్లింగ్ 4) వుషూ

18. మొదటి దశలో 5 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఐటీ సక్షం యువ స్కీం 2024ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1) హర్యానా 2) గుజరాత్
3) ఉత్తరప్రదేశ్ 4) పంజాబ్

19. వినియోగదారుల ధరల సూచిక సీపీఐ ప్రకారం, జూన్ 2024లో రిటైల్ ద్రవ్యోల్బణం ఎంత శాతం నమోదైంది?
1) 4.75 శాతం 2) 4.08 శాతం
3) 6.08 శాతం 4) 5.08 శాతం

20. ఇటీవల మృతి చెందిన అపర్ణ ఏ వృత్తికి సంబంధించనది?
1) నటి 2) రాజకీయవేత్త
3) జర్నలిస్టు 4) రచయిత

| జవాబులు | | | |
|---|---|---|---|
| 10.4 | 11.1 | 12.3 | 13.3 |
| 14.1 | 15.2 | 16.3 | 17.2 |
| 18.1 | 19.4 | 20.1 | |

1. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఏ రాష్ట్రంలోని 55 జిల్లాల్లో ప్రైమ్ మినిస్టర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించారు?
1) పంజాబ్ 2) గుజరాత్
3) ఉత్తరప్రదేశ్ 4) మధ్యప్రదేశ్

2. ఈ–ఫాస్ట్ ఇండియా ఇనిషియేటివ్‌లో భాగంగా కింది వాటిలో గేరిష్ట్ చాలెంజ్‌ను ఏది ప్రారంభించింది?
1) డీఆర్‌డీవో 2) ఇస్రో
3) నీతి ఆయోగ్
4) మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్

3. నవంబర్ 20 నుంచి 24 వరకు వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను భారతదేశం ఏ రాష్ట్రంలో నిర్వహించనుంది ?



1) కర్ణాటక 2) గోవా
3) మహారాష్ట్ర 4) తమిళనాడు

4. 2024, జులైలో బీఎస్ఎన్ఎల్ చైర్మన్, సీఎండీగా ఎవరు నియమితులయ్యారు?
1) రాబర్ట్ రవి 2) అరిందం బగేచి
3) ఇంద్రమణి పాండే 4) తను సింగ్

5. ఇటీవల బజాజ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ తన వినియోగదారుల ఉత్పత్తుల విభాగానికి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఎవరిని నియమించింది?
1) గౌరవ్ బెనర్జీ 2) జితా అహిర్
3) విశాల్ చందా 4) రిషభ్ గాంధీ

6. 2024, జులైలో ఏ రాష్ట్రంలోని కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ ప్రోగ్రాంకు ప్రతిష్ఠాత్మకమైన గుల్బెంకిమన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ 2024 లభించింది?
1) మహారాష్ట్ర 2) ఉత్తర ప్రదేశ్
3) పంజాబ్ 4) ఆంధ్రప్రదేశ్

7. 2024, జులైలో పేటీఎం పేమెంట్ బ్యాంక్ ఎండీ, సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?
1) రజినీష్ కుమార్ 2) అరుణ్ బన్సాల్
3) రాజీవ్ అగర్వాల్ 4) తబ్లేష్ పాండే

8. 2024, జులైలో కేపీ శర్మ ఓలి నేపాల్ ప్రధాన మంత్రిగా ఎన్నోసారి ప్రమాణ స్వీకారం చేశారు?
1) 2 2) 3
3) 4 4) 5

9. 2025లో మొదటి ఒలింపిక్స్ ఈ–స్పోర్ట్స్ గేమ్స్ ను ఏ దేశం నిర్వహిస్తుంది?
1) భారతదేశం 2) ఖతార్
3) యూఎస్ఏ
4) సౌదీ అరేబియా

10. జాస్మిన్ పహోలినిని ఓడించి వింబుల్డన్ ఓపెన్ 2024 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న బార్బోరా క్రెజికోవా ఏ దేశానికి చెందినది?
1) సెర్బియా 2) స్పెయిన్
3) చెక్ రిపబ్లిక్ 4) పోలాండ్

11. కొలంబియాను ఓడించి COPA అమెరికా 2024 టైటిల్‌ను గెలుచుకున్న దేశం?
1) స్పెయిన్ 2) అర్జెంటీనా
3) ఫ్రాన్స్ 4) యూఎస్ఏ

12. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
1) జూలై 14 2) జూలై 15
3) జూలై 16 4) జూలై 17

13. రష్యాలో జరిగిన అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లో గోల్డెన్ శాండ్ మాస్టర్ అవార్డును గెలుచుకున్న ప్రఖ్యాత ఇసుక కళాకారుడు ఎవరు?
1) సాన్యా మల్హోత్రా 2) అందె శ్రీ
3) సుదర్శన్ పట్నాయక్
4) గుడాకేశ్ మోతీ

14. సోషల్ మీడియా గివింగ్ డే ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
1) జూలై 14 2) జూలై 15
3) జూలై 16 4) జూలై 17

15. జూలై 19–22 వరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వార్షిక సమావేశానికి ఏ దేశం ఆతిథ్యం ఇవ్వనుంది?
1) నేపాల్ 2) బంగ్లదేశ్
3) శ్రీలంక 4) భుటాన్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.4 | 2.3 | 3.2 | 4.1 |
| 5.3 | 6.4 | 7.2 | 8.3 |
| 9.4 | 10.3 | 11.2 | 12.2 |
| 13.3 | 14.2 | 15.3 | |

1. అంతరిక్షంలో అంతర్జాతీయ శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి అంతరిక్ష పరిశోధనపై ప్రపంచ సదస్సు ఏ దేశంలో ప్రారంభమైంది?
1) ఉత్తర కొరియా 2) దక్షిణ కొరియా
3) ఇండియా 4) వియత్నాం

2. 2024, జూన్ నాటికి హోల్‌సేల్ ధరల సూచిక (WPI) ద్రవ్యోల్బణం ప్రస్తుత రేటు ఎంత?
1) 1.36 శాతం 2) 2.36 శాతం
3) 3.36 శాతం 4) 2.06 శాతం

3. 'యూరో 2024' తర్వాత అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన థామస్ ముల్లె ఏ దేశానికి చెందినవాడు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) బెల్జియం 4) స్పెయిన్

4. వరల్డ్ చాంపియన్‌షిప్స్ ఆఫ్ లెజెండ్స్ టైటిల్స్ 2024ను ఏ జట్టు గెలుచుకుంది?
1) ఇండియా చాంపియన్స్
2) పాకిస్థాన్ చాంపియన్స్
3) ఇంగ్లండ్ చాంపియన్స్
4) ఆస్ట్రేలియా చాంపియన్స్

5. 2024, సెప్టెంబర్ 11, 12లో పౌర విమానయానంపై రెండో ఆసియా పసిఫిక్ మంత్రుల సమావేశాన్ని ఏ దేశం నిర్వహించింది?
1) చైనా 2) ఇండియా
3) యూఎస్ఏ 4) ఫ్రాన్స్

6. వినయ్ క్వాత్రా పదవీ కాలం పూర్తయిన తర్వాత విక్రం మిస్రీ ఎన్నో విదేశాంగ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు?
1) 33 2) 34
3) 35 4) 36

7. అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 17న నిర్వహిస్తారు. రోమ్ శాసనం ఏ సంవత్సరంలో ఆమోదించారు?
1) 1996 2) 1997
3) 1998 4) 1999

8. ప్రపంచంలోని అతిపెద్ద సీఈవో–లెడ్ క్లైమెట్ అలయన్స్ అయిన అలయన్స్ ఆఫ్ సీఈవో క్లైమెట్ లీడర్స్‌కు కో–చైర్‌గా ఎవరు ఎంపికయ్యారు?
1) ఎలన్ మస్క్ 2) జెఫ్ బెజోస్
3) సత్య నాదెల్ల 4) సుమంత్ సిన్హా

9. దేశంలో మొదటి రోడోడెండ్రాన్ గార్డెన్ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) అసోం
2) సిక్కిం
3) అరుణాచల్ ప్రదేశ్
4) ఉత్తరాఖండ్

10. ఏ రాష్ట్రంలో జగన్నాథ దేవాలయం నాలుగు దశాబ్దాలుగా మూతపడింది?
1) హర్యానా 2) గుజరాత్
3) తమిళనాడు 4) ఒడిశా

11. హరేలా పండుగను భారతదేశంలో ఏ రాష్టంలో జరుపుకొంటారు?
1) హిమాచల్ ప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
3) ఉత్తరప్రదేశ్ 4) ఉత్తరాఖండ్

12. మాదక ద్రవ్యాల నేరాలను నివేదించడానికి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రారంభించిన జాతీయ టోల్–ఫ్రీ టెలిఫోనిక్ హెల్ప్‌లైన్ పేరు ?
1) SAHYOG 2) SURAKSHA
3) MANAS 4) NIRBHAR

13. 2024, జులైలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూలై 15 నుంచి అమల్లోకి వచ్చిన నెల నుంచి మూడు సంవత్సరాల వరకు ఉన్న కాల వ్యవధికి మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్ – బేస్డ్ లెండింగ్ రేట్ (MCLR)ని 5–10 బేసిస్ పాయింట్లు పెంచింది. ఎస్‌బీఐలో వివిధ పదవీకాలానికి ఏర్పరిచిన నూతన MCLR రేటు ఏంటి?
1. నెలకు 8.35 శాతం
2. సంవత్సరానికి 8.85 శాతం
3. మూడేళ్లకు 9 శాతం
1) 1 2) 2, 3
3) 1, 3 4) 1, 2, 3

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.2 | 2.3 | 3.2 | 4.1 |
| 5.2 | 6.3 | 7.3 | 8.4 |
| 9.4 | 10.4 | 11.4 | 12.3 |
| 13.4 | | | |

1. ఎక్సర్‌సైజ్ పిచ్ బ్లాక్ 2024 ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
1) ఇండియా, ఆస్ట్రేలియా
2) ఇండియా, యూకే
3) ఇండియా, రష్యా
4) ఇండియా, యూఎస్ఏ

2. ఏ కంపెనీ అగ్రి సొల్యూషన్స్ ప్రొవైడర్ గ్రామ్ ఉన్నతితో కలిసి ప్రాజెక్ట్ మ్యాంగో ఉన్నతిని ప్రారంభించినట్టు ప్రకటించింది?
1) కోకా–కోలా ఇండియా
2) జిందాల్ ఎంటర్‌ప్రైజెస్
3) రియల్ ఇండియా
4) డాబర్ ఇండియా

3. కింది వాటిలో రిటైల్ ఇన్వెస్టర్స్ కోసం సేవింగ్స్ + ఉత్పత్తిని ప్రారంభించినది ఏది?
1) ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్
2) హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్ కో–లిమిటెడ్
3) బజాజ్ ఫిన్‌సర్వ్ ఎసెట్ మేనేజ్‌మెంట్
4) బంధన్ మ్యూచువల్ ఫండ్

4. నల్లతంబి కళైసెల్వీ రెండోసారి కింది ఏ సంస్థలో డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు?
1) కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్
2) ఇండియా కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్
3) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
4) ఐసీఎంఆర్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.1 | 2.1 | 3.1 | 4.1 |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

